## పూజా ఇదేం మాస్ విధ్వంసం బాబోయ్..!




బుట్ట బొమ్మ పూజా హెగ్దే కెరీర్ దాదాపు ముగిసింది.. ఇక అమ్మడు ఏం చేసినా అవకాశాలు రావనుకున్న వారందరికీ ఆమె చేస్తున్న సినిమాల లిస్ట్ చూసి ఫ్యూజులు అవుట్ అయ్యాయి. తెలుగులో రాధే శ్యాం, ఆచార్య.. తమిళ్ లో బీస్ట్.. హిందీలో కిసి కాభాయ్ కిసికి జాన్ ఫలితాలన్నీ నిరాశ పరచడంతో పూజా హెగ్దే కెరీర్ రిస్క్ లో పడింది. గత రెండేళ్లుగా పూజా కి అసలే మాత్రం టైం కలిసి రాలేదు. ఐతే అమ్మడు మాత్రం ఏమాత్రం కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వకుండా ఉంటూ వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్ లో షాహిద్ కపూర్‌తో దేవా సినిమా చేస్తున్న పూజా హెగ్దే ఆ సినిమాతో తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. ఐతే అనూహ్యంగా పూజాకి వరుస సినిమా ఛాన్స్‌లు వస్తున్నాయి. ఇప్పటికే సూర్య రెట్రోలో ఛాన్స్ దక్కించుకున్న పూజా హెగ్దే నెక్స్ట్ దళ పతి విజయ్ చివరి సినిమాలో కూడా అవకాశం పట్టేసుకుంది. అదే తమిళ్‌లో లారెన్స్‌తో కలిసి కాంచనా 4లో కూడా ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది.
కోలీవుడ్‌లో ఒకే సారి 3 సినిమాల ఆఫర్ అందుకున్న పూజా బేబ్ ఆ సినిమాతో అదరగొట్ట బోతుందని చెప్పొచ్చు. ఇక మరోపక్క హిందీలో కూడా పూజా నెక్స్ట్ వరుణ్ ధావన్ చేస్తున్న సినిమాలో కూడా ఆమె నటించ బోతు న్నట్టు తెలుస్తుంది. ఇదే కాకుండా తెలుగు లో ఎస్.ఎల్.వి సినిమాస్ నిర్మిస్తున్న సినిమాలో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తుండగా ఆ సినిమాలో కూడా పూజా హెగ్దే లక్కీ ఛాన్స్ పట్టేసిందట. ఇలా వరుసగా ఐదా రు సిని మాలతో పూజా కంబ్యాక్ ఒక రేంజ్‌లో ఉండ బోతుందని అనిపిస్తుంది. మొన్నటిదా కా చేతి లో సినిమాలు లేక డైలమాలో ఉన్న పూజా ఇప్పుడు ఒకేసారి సిని మాల న్నీ రావడంతో ఫుల్ హ్యాపీగా ఉంది. పూజాహెగ్దే ఈ మాస్ విధ్వంసం చూ స్తే మాత్రం ఫ్యాన్స్ అంతా కూడా ఫుల్ ఖుషి అవుతున్నారు. పూజా బేబి ఈ సిని మాలతో మరోసారి తన సత్తా చాట నుంది. ఐతే ఇందులో కొన్ని పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు కూడా ఉన్న ట్టు తెలుస్తుంది. ఐతే పూజా హెగ్దే మాత్రం తన గ్లామర్ తో ఆడియ న్స్‌కి మరోసారి ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అవుతు న్నట్టు తెలుస్తుంది. ఐతే అంతా బాగుంది కానీ అమ్మడు తెలుగులో కూడా వరుస సినిమాలు చేస్తే చూడాలని అమ్మడి తెలుగు ఫ్యాన్స్ కోరుతున్నారు.

## SSMB29 జోడి..
## రికార్డులకు తెరలేపే కాంబినేషన్!



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు రాజమౌళి కలయికలో రానున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ SSMB29 గురించి రోజుకో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వస్తోంది. తాజాగా ఈ చిత్రంలో గ్లామరస్ నటి ప్రియాంక చోప్రా కథానాయికగా ఎంపికైనట్లు మరో బజ్ మొదలైంది. ప్రియాంక చోప్రా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన నటి కావడంతో ఆమెనే ఫిక్స్ చేసేలా ఉన్నట్లు గతంలో టాక్ వచ్చింది. ఇక మహేష్ రాజమౌళి కాంబినేషన్‌పై ఇప్పటికే ఉన్న హైప్, ఈ ప్రాజెక్ట్‌ను పాన్ వరల్డ్ స్థాయికి తీసుకెళు తున్నాయి.మహేష్ బాబు ఈ చిత్రంలో యూనిక్ క్యారెక్టర్‌ను పోషించబోతున్నారట. అమెజాన్ అడవులను బ్యాక్‌డ్రాప్‌గా తెరకెక్కించబడుతున్న ఈ కథలో ప్రియాంక పాత్రకు స్పెషల్ సీక్వెన్స్‌లు ఉంటాయట. ఈ చిత్రం మొదట్నుంచీ ఇంటర్నేషనల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తున్నట్లు లీక్స్ వస్తున్నాయి, ఇక ప్రియాంక చోప్రా ఎంపిక అంచనాలను రెట్టింపు చేస్తోంది. గతంలో కూడా ప్రియాంక కొన్ని హాలీవుడ్ ప్రాజెక్ట్‌లలో మెరిసి, గ్లోబల్ లెవెల్‌లో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఇప్పుడు మహేష్ బాబుతో కలిసి ఆమె నటిస్తే క్రేజ్ మాములుగా ఉండదు. ఈ ప్రాజెక్ట్‌పై రాజమౌళి చాలా ఇంటెన్స్‌గా వర్క్ చేస్తున్నారని సమాచారం. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తెలుగు సినిమా స్థాయిని మరింత పెంచేలా ఉండబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో గత చిత్రాలు బాహుబలి సిరీస్, సినిమాలు భారీ విజయం సాధించాయి. ఇప్పుడు SSMB29 కూడా అదే రేంజ్‌లో బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు ఆశిస్తున్నాయి. మరోవైపు, ప్రియాంక చోప్రా అభిమానులు ఈ వార్తపై హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. మహేష్ బాబు మొదటిసారి హాలీవుడ్ స్థాయి కథానాయికతో నటించడం ఆయన కెరీర్‌లో మరో క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ ప్రాజెక్ట్ గ్లోబల్ లెవెల్‌లో ఎంతటి ఇంపాక్ట్‌ను క్రియేట్ చేస్తుందో చూడాలి. పైగా రాజమౌళి డైరెక్షన్‌లో కంటెంట్ ఎలా ఉంటుందనేది ఇప్పటికే ప్రేక్షకుల్లో పెద్ద క్యూరియాసిటీని సృష్టించింది. ఇంకా, ఈ చిత్రం షూటింగ్ 2025 ప్రారంభంలో మొదలవుతుందని సమాచారం. షూటింగ్ కోసం ఇప్పటికే పలు లొకేషన్‌లను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ వార్తపై అంచనాలు మరింత పెరగడం ఖాయం. దాదాపు 1000 కోట్ల బడ్జెట్ తో రెండు భాగాలుగా ఈ సినిమా రూపొందే అవకాశం ఉంది. ఇక సినిమాకు సంబంధించిన వర్క్ షాప్ ఇదివరకే స్టార్ట్ అయినట్లు సమాచారం.

## వెంకీ జెట్ స్పీడ్ సాంగ్..
## వ్వాటే టాలెంట్!



టాలీవుడ్ హీరో విక్టరీ వెంకటేష్ తన లేటెస్ట్ ప్రాజెక్ట్ కోసం సింగర్‌గా మారడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై ఇప్పటికే పాజిటివ్ వైబ్రేషన్స్ నెలకొన్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఇక ఐశ్వర్య లక్ష్మీ మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు. ఇక వరుస అప్డేట్స్ తో మేకర్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఆల్బమ్‌లోని రెండు పాటలు భారీ విజయం సాధించాయి. గోదారి గట్టుమీద, మీను అనే రెండు పాటలు వినసొంపుగా ఉండడంతో వెంటనే వైరల్ అయ్యాయి. ఇక మరో మాస్ పాటను ఇప్పుడు వెంకటేష్ వాయిస్ ఓవర్ తో అందించబోతున్నారు. ఇప్పటికే ప్రమోషన్ లో భాగంగా రిలీజ్ చేసిన వీడియో కూడా బాగా ట్రెండ్ అయ్యింది. ఇక మూడవ పాట వెంకటేష్ గానంతో విజిల్స్ వేసేలా ఉంటుందట. ఆ పాటను వెంకటేష్ కేవలం 20 నిమిషాల్లోనే పాడి అందరినీ ఆశ్చర్యపరిచారని తెలుస్తోంది. ఈ పాటలో వెంకీ గారి వాయిస్ కొత్తదనాన్ని తీసుకువచ్చిందని.. పాటకు ఆయన వాయిస్ సరిగ్గా సరిపోయిందని మ్యూజిక్ టీమ్ ద్వారా తెలుస్తోంది. అలాగే ఈ పాటకు మరో కొత్త లేడీ సింగర్ తన వాయిస్ ఇచ్చింది. ఆమె వాయిస్ సాఫ్ట్‌గా, ఆకట్టు కునేలా ఉందని అంటున్నారు. సంక్రాంతి నేపథ్యంలో రూపొందించిన ఈ పాట కుటుంబ ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటుందని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది. పాట విడుదలకు ముందే సంగీత ప్రియుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. వెంకటేష్ ఎప్పుడూ పాత్రలలో కొత్తదనాన్ని చూపించడంలో ముందుంటారు. ఇప్పుడు సింగర్‌గా కూడా తన టాలెంట్‌ను ప్రదర్శించడం ఆయన మల్టీటాలెంటెడ్ ఇమేజ్‌ను మరింత బలపరిచింది. చివరగా వెంకీ గురు సినిమాలో ఒక పాట పాడిన విషయం తెలిసిందే. అది అప్పట్లో మంచి వైబ్ క్రియేట్ చేసింది. ఇక సంక్రాంతి వస్తున్నాం.. సినిమాకు భీమ్స్ సంగీతం అందించారు. సినిమాలో వెంకీ ఎక్స్ కాప్‌గా కనిపించబోతున్నారు. ఇక అతనికి భార్యగా ఐశ్వర్య లక్ష్మీ నటిస్తుండగా మీనాక్షి మరో పోలీ స్ పాత్రలో కనిపించనుంది. వీరి ముగ్గురి మధ్య సాగే కథలో మంచి ఫ్యామిలీ ఏమోషన్ కామె డీ డ్రామా హైలెట్ అవుతుందని అనిల్ రావిపూడి క్లారిటీ ఇచ్చారు. తప్పకుండా సంక్రాంతికి ఈ సినిమా బెస్ట్ ఫ్యామిలీ మూవీగా నిలుస్తుందని మేకర్స్ నమ్ముతు న్నారు. మరి సినిమా ఏ స్థాయిలో సక్సెస్ అవుతుందో చూడాలి.

## తలకిందులైన అందాల జాక్వెలిన్



శ్రీలంక ముద్దుగుమ్మ అయిన అందాల జాక్వెలిన్ ఫెర్నాండెజ్ రియాల్టీ షో ద్వారా ఇండియన్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచింది. అందాల ఆరబోత చేస్తూ ప్రత్యేక పాటల్లో ఈమె చేసే డాన్స్‌కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా పొందిన ఈ అమ్మడు కొంత కాలం రిపోర్టర్‌గా శ్రీలంకలో చేసింది. ఆ తర్వాత మోడలింగ్ ద్వారా మెల్ల మెల్లగా గ్లామర్ ప్రపంచానికి దగ్గర అయ్యింది. 2006లో మిస్ యూనివర్స్ శ్రీలంక కిరీటాన్ని గెలుచుకోవడం ద్వారా 2006లో మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొంది. మర్డర్ 2 సినిమాతో ఆమె హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది. రేస్ 2 లోనూ నటించి మెప్పించిన ఈ అమ్మడు బాలీవుడ్ లో టాప్ హీరోయిన్స్‌కి పోటీగా నిలిచింది. గడచిన పదేళ్ల కాలంలో వరుసగా సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్న జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఇప్పటికీ వరుసగా సినిమాల్లో నటిస్తూ దూసుకు పోతుంది. డాన్స్ షోలు, ఇతర రియాల్టీ షోల ద్వారా మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. విభిన్నమైన నెట్టెడ్ బ్లాక్ డ్రెస్‌లో జాక్వెలిన్ తల కిందులుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. జాక్వెలిన్ ఎప్పుడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూనే ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఈమె అందాల ఆరబోత ఫోటోలు ఉన్నాయి. పైగా ఈసారి తల కిందులుగా ఉండి ఫోటోలకు ఫోజ్ ఇవ్వడంతో గుండె జారి గొంతులకు వచ్చినంత పనైంది అంటూ ఆమె ఫాలోవర్స్, సోషల్ మీడియా జనాలు జాక్వెలిన్ అందాల ఫోటోల గురించి ప్రముఖంగా కామెంట్స్ చేస్తూ తెగ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం పలు చిత్రాల్లో నటిస్తున్న ఈ అమ్మడు వచ్చే ఏడాది బాక్సాఫీస్ వద్ద సంద డి చేయబోతుంది. అందాల ఆరబోత పాత్రల్లోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా నటిగా మంచి గుర్తింపు దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తుంది. ఈ ఏడాదిలో అమెరికన్ మూవీలో నటించడం ద్వారా హాలీవుడ్ ప్రేక్షకులకు దగ్గర అయ్యింది.

## ఇక్కడ అల్లు అర్హ.. అక్కడ రాహా కపూర్



చూడటానికి చిటికిన వేలెడంత లేదు.. నిండా ఇంకా నాలుగేళ్లయినా నిండలేదు. కానీ ఫాలోయింగ్ మాత్రం మామూలుగా లేదు. తనను పిలిచిన వారందరికీ విష్ చేస్తోంది. హాయ్! అంటే భాయ్ చెబు తోంది.. టాటా బాయ్ బాయ్ అంటూ ఫోజులిస్తోంది. తనను అదే పనిగా ఆటపట్టించే ఫోటోగ్రాఫర్లను టీజ్ చేస్తోంది. అలా మమ్మీ చంక నెక్కినా కానీ, అక్కడి నుంచే ఫోటోగ్రాఫర్లు, తనను అభిమానుల్లో అను సరించే వారి వైపు చూస్తూ చేతులు ఊపు తోంది. పైగా గాల్లో కిస్ లు ఇస్తూ అల్లరి చేస్తూ... వామ్మోవ్ చిచ్చర పిడుగు అనడంలో సందేహం లేదు. ఇంకా రెండేళ్లు అయినా నిండని ఆ చిన్నారి వేషాలు చూడటానికి ఆశ్చర్య పరుస్తున్నాయి. ఆ దృశ్యం ఎంతో ముచ్చట గొలుపు తోంది. ఇంతకీ ఈ ఎపిసోడ్ లో చిన్నారి ఎవరో తెలుసు కదా! పేరు రాహా కపూర్. ఆలియా భట్- రణబీర్ కపూర్ జంట గారాలపట్టీ. వందల కోట్ల ఆస్తికి ప్రస్తుతానికి ఏకైక వార సురాలు. తన తండ్రి రణబీర్ కుమార్తె రాహా కోసం ఏకంగా 200కోట్ల విలువ చేసే ఇంటిని రాసిచ్చిన విషయం తెలి సిన దే. స్వతహాగానే మమ్మీ డాడీ నుంచి స్టార్ అప్పి యరెన్స్ తనకు పుట్టుకతోనే అబ్బినట్టు కనిపిస్తోంది. తను ఎక్కడ ఉంటే అక్కడ చుట్టూ వాతావరణంలో స్టార్ వైబ్స్ కని పిస్తున్నాయి. ఈ ఏజ్ లో ఎంత చిలిపి ఎంత అల్లరి. నిజంగా స్టార్ కిడ్ రాహా ఆలియాను మించిన గడుసరి. రణబీర్ ని మించిన గడుగ్గాయ్ లా కనిపిస్తోందని అభిమానులు పొగిడేస్తున్నారు. రాహా క్యూట్ అల్లరి వేషాలు చూస్తుంటే ఎవరికైనా ముచ్చట కలుగుతుంది. అలా అక్కడ హొటల్ రిసెప్షన్ నుంచి లోనికి వెళుతూ మామ్ డాడ్ ని మించిన ఫాలోవర్స్ ని ఆస్వాధిస్తోంది రాహా. రాహా గడుసుతనం అల్లరి చూశాక మీడియా సైతం ముచ్చటపడింది. ప్రస్తుతం రాహా చిలిపి అల్లరి చేష్టల వీడియోలు నిజంగా వెబ్ ని ఊపేసేంతగా వైరల్ అవుతున్నాయి. చూడటానికి అచ్చం ఆలియా భట్ లా కనిపిస్తున్న రాహా కు నిజంగా డాడీ రణబీర్ లోని అల్లరి అబ్బిందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. రాహా వేషాలు చూసి ఆలియా నవ్వు ఆపుకోలేని స్థితికి చేరుకుంది. మరోవైపు టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ కూడా అంతే చిలిపి అల్లరితో నెటిజనులను నిరంతరం ఆకర్షిస్తున్న సంగతి తెలిసిందే. స్టార్ కిడ్స్ లో ఇలాంటి లక్షణాలు చాలా అరుదు. అలాంటి చిన్నారుల భవిష్యత్ ని ఊహిస్తే అది ఎంత వైబ్రేంట్ గా సాగుతుందో ఊహించగలం.